
Telanganasamajam.com

# తెలంగాణ సమాజం

తెలుగు దినపత్రిక

హైదరాబాద్: ఎడిటర్ : పి. రమేష్ సంపుటి : 02 సంచిక : 298 18 బుధవారం డిసెంబర్ 2024 పేజీలు :08 వెల: రూ. 3.00


## ఇళ్లు కూల్చారు సరే...

▶▶ మరి ఇఎంఐలు ఎవరు కడతారు..? : ఎమ్మెల్సీ కవిత కొద్దిగా మానవత్వాన్ని చాటుకోండి

**హైదరాబాద్, డిసెంబర్ 17 (తెలంగాణ సమాజం):**



కాంగ్రెస్ ప్రభుత్వం కూలగొట్టిన ఇండ్లకు బ్యాంకు నుంచి అప్పులకు ఇఎంఐలు ఉంటే సీఎం రేవంత్‌రెడ్డి కడతాడా అని ఎమ్మెల్సీ కవిత ప్రశ్నించారు. మూసీ అభివృద్ధి కోసం మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా డీపీఆర్ చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు శాసనమండలిలో ప్రస్తావించగా.. ఎమ్మెల్సీ కవిత పలు అంశాలపై ప్రశ్నలు సంధించారు. మూసీ నది విషయంలో డీపీఆర్ ఆధారంగా అంచనా వ్యయాలు ఉంటాయని ప్రభుత్వం చెబుతోంది. కానీ రూ. 4100 కోట్లు కావాలని ప్రపంచ బ్యాంకును ప్రభుత్వ ఆశ్రయించినట్లు మాకు నిర్దిష్టమైన సమాచారం ఉంది. ప్రపంచ బ్యాంకును ప్రభుత్వం ఆశ్రయించిన విషయం వాస్తవమా కాదా..? డీపీఆర్ తయారు కాలేదని ప్రభుత్వం ఈ రోజు సభకు చెప్పింది. ఏ తేదీన ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సాయం కోరుతూ ప్రతిపాదనలు పంపించింది. మూసీ కోసం రూ. 14,100 కోట్ల వ్యయం అవుతుందని, నిధులతో పాటు అనుమతులు ఇప్పించాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఏ ప్రాతిపదికన అడిగారు.ఒక వేళ కేంద్రాన్ని సాయం కోరడం, ప్రపంచ బ్యాంకు సాయం కోరడం వాస్తవమైతే సభను, ప్రజలను ఎందుకు తప్పుదోవపట్టిస్తున్నారు..? సభను తప్పుదోవ పట్టిస్తే అవసరమైతే ప్రివిలేజ్ మోషన్‌ను ప్రవేశపెడుతాం అని కవిత హెచ్చరించారు. మూసీ నదిగర్భంలో నివసించే 309 కుటుంబాలు వాళ్లంతట వాళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారని ప్రభుత్వం చెబుతుందన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సాయం అందించండి

## నిర్మలకు పయ్యావుల వినతి



**న్యూఢిల్లీ,డిసెంబర్17(తెలంగాణ సమాజం):**

ఆంధ్రప్రదేశ్‌కు ఆర్థిక సాయం అందించాలని ఏపీ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ మేరకు దిల్లీలో కేంద్ర మంత్రి నిర్మాలా సీతారామన్‌తో పయ్యావుల కేశవ్ భేటీ అయ్యారు. గత ఐదేళ్లలో 93 కేంద్ర పథకాలు రాష్ట్రంలో అమలు చేయలేదని సీతారామన్ దృష్టికి తీసుకెళ్లారు. ఆ పథకాలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని.. 73 కేంద్ర పథకాలను పునరుద్ధరించినట్లు చెప్పారు. రాష్ట్ర వాటా ఇచ్చిన పథకాలకు కేంద్ర నిధులు ఇవ్వాలని కోరారు. పెండింగ్ నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. వెనుకబడిన ప్రాంతాలకిచ్చే ప్రత్యేక గ్రాంట్ పెండింగ్ నిధులు ఇవ్వాలన్నారు.

## రాష్ట్రపతి ముర్ముకు హైదరాబాద్ లో ఘన స్వాగతం

స్వాగతం పలికిన గవర్నర్, సీఎం

శీతాకాల విడిది కోసం నగరానికి వచ్చిన రాష్ట్రపతి

ఈనెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం

**హైదరాబాద్,డిసెంబర్ 17(తెలంగాణ సమాజం):**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేట విమానాశ్రయంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో గవర్నర్, సీఎంతో పాటు మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు. రాష్ట్రపతి హకీంపేట నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్ వచ్చారు. రాష్ట్రపతి రేపు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం నిర్వహిస్తారు.

## గ్రూప్ 2 పరీక్షలకు 45.57 శాతమే హాజరు

**హైదరాబాద్,డిసెంబర్ 17(తెలంగాణ సమాజం):**

తెలంగాణ రాష్ట్రంలో సోమవారంతో గ్రూప్ 2 పరీక్షలు ముగిశాయి. మొత్తం 783 గ్రూప్ 2 పోస్టుల భర్తీకి రెండు రోజుల పాటు జరిగిన పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. డిసెంబరు 15, 16 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా 1368 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. అయితే సాధారణంగా గ్రూప్ 2 పరీక్షకు గణనీయమైన పోటీ ఉంటుంది. దరఖాస్తు సమయంలో కూడా దాదాపు ఐదున్న లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఏం జరిగిందో తెలియదుగానీ పరీక్షకు మాత్రం కనీసం సగం మంది కూడా హాజరుకాలేదు. డిసెంబర్ 15 (ఆదివారం) జరిగిన పేపర్ 1 పరీక్షకు 2,57,981 మంది అంటే 46.75 శాతం మంది, పేపర్ 2 పరీక్షకు 2,55,490 మంది అంటే 46.30 మంది పరీక్ష రాశారు.

2 లో

## బీఆర్ఎస్‌పై ఆర్థిక శాఖ మంత్రి మాటలు అవాస్తవం : హరీశ్‌రావు

**హైదరాబాద్, డిసెంబర్ 17 (తెలంగాణ సమాజం):**



బీఆర్ఎస్‌పై కావాలనే బురద జల్లుతున్నారని, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఉచిత విద్యుత్‌కు బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉచిత విద్యుత్‌కు రూ. 65 వేల కోట్లు విద్యుత్ శాఖకు చెల్లించామని స్పష్టం చేశారు. కానీ భట్టి విక్రమార్క తప్పుడు లెక్కలు చెబుతూ సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది కాలంలో రూ. 1,27,208 కోట్లు అప్పు చేసి కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా కట్టలేదు. మా హయాంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం. మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని అందించాం. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆస్తుల కల్పన చేసింది..

## విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

జీవో 140ని సవరించాలి ఎంబీబీఎస్?,

బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టులో ఊరట

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ




**హైదరాబాద్,డిసెంబర్ 17(తెలంగాణ సమాజం):**

తెలంగాణ రాష్ట్ర ఎంబీబీఎస్?, బీడీఎస్? విద్యార్థులకు హైకోర్టు బిగ్? రిలీఫ్?ను కల్పించింది. ఇతర రాష్ట్రాల్లో ఉన్నతమైన వైద్యవిద్య కోసం వెళ్లి చదువునభ్యసించిన తెలంగాణ విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలని ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో జీవో 140ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్ల కోసం అప్లై చేసుకునే విద్యార్థులలో ఇంటర్ చదువుకు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణ రాష్ట్రంలో చదివిన వారినే స్థానికులుగా పరిగణించేలా ప్రభుత్వం జీవో నెంబర్? 33ను జారీ చేసింది. దీనిపై కొందరు బాధితులు అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు.

# విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలి

మొదటి పేజీ తరువాయి

విచారణ చేపట్టిన ధర్మాసనం స్థానికతకు సంబంధించిన రూల్స్? అండ్? రెగ్యులేషన్స్?ను కొత్తగా రూపొందించాలని న్యాయస్థానం ప్రభుత్వాన్ని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు గతంలో జరిగిన కౌన్సెలింగ్ ప్రక్రియకు అనుమతించింది. కోర్టులో పిటిషన్? వేసిన 135 మంది వైద్య విద్యార్థులకు కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అవకాశం కల్పించాలని ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఉత్తర్వులను కూడా పరిగణనలోకి తీసుకోవాలంది. సుప్రీంకోర్టు తీర్పుపై ప్రభుత్వం న్యాయశాఖ సమీక్ష చేసింది. న్యాయస్థానం సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆ విద్యార్థులను కౌన్సెలింగ్‌కు అనుమతించింది. కోర్టును ఆశ్రయించిన 135 మంది విద్యార్థుల మెరిట్ జాబితాను ప్రత్యేకంగా మరోసారి విడుదల చేసింది.తెలంగాణలో ప్రస్తుతం 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. వాటిలో 15 శాతం సీట్లు ఆలిండియా కోటా కింద భర్తీ అవుతున్నాయి. మిగిలిన సీట్లు తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకే కౌన్సెలింగ్‌లో అందుబాటులో ఉంటాయి. వీటికి అదనంగా ప్రైవేటు కళాశాలల్లో మరో 4,810 సీట్లు ఉన్నాయి. వీటిలో సగం కన్వీనర్ కోటా కింద భర్తీ అవుతాయి. మిగిలినవి బీ, సీ కేటగిరీ సీట్లుగా అందుబాటులో ఉన్నాయి.

# లోక్‌సభ ముందుకు జమిలి ఎన్నికల బిల్లు

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 17(తెలంగాణ సమాజం):**

కేంద్ర మంత్రి, తెలుగు దేశం పార్టీ సభ్యుడు పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ బిల్లును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జాతి నిర్మాణానికి ఈ బిల్లు దోహద పడుతుందని చెప్పారు. కాగా.. ఈ బిల్లును ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పలువురు సభ్యులు మాట్లాడుతూ.. ఈ బిల్లు ఆమోదం పొందితే కేంద్ర ఎన్నికల సంఘానికి మరిన్ని అధికారాలు ఇచ్చినట్టేనని తెలిపారు. అధికార పక్షానికి సభలో మూడింట రెండు వంతుల మంది సభ్యుల మద్దతు లేనప్పుడు ఈ బిల్లును ఎలా తీసుకువస్తారని ప్రశ్నించారు. ప్రధానంగా తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది. వచ్చే ఏడాది ఈ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో తృణమూల్ సభ్యులు వ్యతిరేకించడం గమనార్హం. అయితే.. ఎన్డీయే కూటమిలోని జేడీయూ, జేడీఎస్ నాయకులు మౌనంగా ఉన్నారు. ఇక, బీజేపీ సభ్యులు మాత్రం ప్రతిపక్షాల వైఖరిని ఎండగట్టారు. ప్రతి బిల్లును అడ్డుకుంటున్నారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. దీనిపై చర్చ సాగుతుందని.. జాయింట్ పార్లమెంటరీ కమిటీని కూడా ఏర్పాటు చేస్తామని బీజేపీ సభ్యులు తెలిపారు. అయితే.. అసలు సభలో అధికార పక్షానికి బలం లేనప్పుడు.. ఈ బిల్లును తీసుకురావడంలో ఔచిత్యం ఏంటని కాంగ్రెస్ సభ్యులు నిలదీశారు. మొత్తంగా లోక్‌సభలో పెద్ద ఎత్తున దుమారం రేగింది. ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా, కేంద్ర పాలిత ప్రాంతాలకు సంబంధించిన చట్ట సవరణ బిల్లును కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఎన్డీయే మిత్ర పక్షాలు ఈ బిల్లులకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. కానీ ఈ జమిలి బిల్లును కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయి చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపనున్నారు. జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఓటింగ్?కు ముందు జమిలి బిల్లుపై విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. "129వ రాజ్యాంగ సవరణ బిల్లు రాజ్యాంగ వ్యతిరేకం. రాజ్యాంగ మౌలిక స్వరూపంపై దాడి చేస్తున్న ఈ బిల్లులను వ్యతిరేకిస్తున్నాం" అని కాంగ్రెస్ సభ్యుడు మనీశ్? తివారీ స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌కు విరుద్ధంగా బిల్లులను ప్రవేశపెట్టారని ఆయన మండిపడ్డారు. "రాజ్యాంగ సవరణ బిల్లు దేశ ఎన్నికల ప్రక్రియనే సమూలంగా మార్చివేస్తుందని, దీనిపై చర్చ జరగాలని" ఆర్ఎస్‌పీ సభ్యుడు ప్రేమచంద్ర పట్టుబట్టారు."ఏకకాల ఎన్నికల బిల్లు ద్వారా రాజ్యాంగ విధ్వంసానికి పాల్పడుతున్నారు" అని సమాజ్‌వాదీ నేత ధర్మేంద్ర యాదవ్ ఆరోపించారు. జమిలి ఎన్నికలు నియంతృత్వానికి దారి తీస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. "జమిలి ఎన్నికలంటే రాష్ట్రాల హక్కులను దెబ్బతీయడమే" అని టీఎంసీ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ ఆరోపించారు. జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి వైరస్ లాంటివని విమర్శించారు. కేవలం ఒక వ్యక్తి (మోదీ) కలను నెరవేర్చేందుకే బిల్లు పెట్టారని బెనర్జీ ఆరోపించారు. జమిలి బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు డీఎంకే సభ్యుడు టీఆర్ బాలు చెప్పారు. ఎన్డీయే మిత్రపక్షమైన టీడీపీ జమిలి ఎన్నికల బిల్లుకు మద్దతు తెలిపింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ బిల్లుకు మద్దతు తెలపగా, విపక్ష సభ్యుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. శివసేన ఉద్ధవ్ వర్గం బిల్లును వ్యతిరేకించగా, శిందే వర్గం సభ్యులు మద్దతు తెలిపారు. ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్, ఎంఐఎం, సీపీఎం సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఎన్సీపీ ఎస్పీ సభ్యురాలు సుప్రియా శూలే బిల్లును వ్యతిరేకించారు. టీఆర్ బాలు కోరినట్లు బిల్లును జేపీసీకి పంపించి చర్చకు ముగింపు పలకాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా సూచించారు. సమాఖ్య స్ఫూర్తికి జమిలి బిల్లు విరుద్ధం కాదని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ చెప్పారు.

# గ్రూప్ 2 పరీక్షలకు 45.57 శాతమే హాజరు

మొదటి పేజీ తరువాయి

ఇక డిసెంబరు 16న ఉదయం జరిగిన పేపర్ 3 పరీక్షకు 2,51,738 (45.62 శాతం) మంది, మధ్యాహ్నం జరిగిన పేపర్ 4 పరీక్షకు 2,51,486 (45.57 శాతం) మంది హాజరయ్యారు. పేపర్ 3 (ఎకానమీ) కఠినంగా ఉన్నట్లు అభ్యర్థులు తెలిపారు. ఈ పేపర్‌లో కేంద్ర, రాష్ట్రాల బడ్జెట్‌లు, సర్వేలు, పంటలు, జనాభా లెక్కలు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లు, మహాలక్ష్మి పథకం, రెవెన్యూ లోటు, జిల్లాల ర్యాంకులు తదితర అంశాలపై ప్రశ్నలు వచ్చాయని అభ్యర్థులు తెలిపారు. ఇక సోమవారం మధ్యాహ్నం జరిగిన పేపర్ 4 (తెలంగాణ ఉద్యమం, చరిత్ర) పరీక్షలో తెలంగాణ తల్లి విగ్రహంపై సహా తెలంగాణ ఉద్యమం, కమిటీలు, ఉద్యమకారులు, సంస్థలు, పార్టీలు, ఉద్యమ గేయాలు, రైతు ఉద్యమాలు, నిజాం పాలన, విప్లవ సంస్థలు, ఎన్టీఆర్, చంద్రబాబు, కిరణ్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ వంటి అంశాలపై ప్రశ్నలు అడిగారు. ఉద్యమంలో కేసీఆర్, సోనియాగాంధీ, చిదంబరం, ప్రణబ్‌ముఖర్జీ పాత్రలపై కూడా ప్రశ్నలు వచ్చాయి. అన్నింటికన్నా పేపర్ 4 పరీక్ష సులభంగా ఉన్నట్లు అభ్యర్థులు పేర్కొన్నారు. ఈ పరీక్ష ఫలితాలు త్వరలోనే వెల్లడికానున్నాయి.

తెలంగాణ సమాజం

## సంపాదకీయం

# కేటీఆర్ మెడకు ఫార్ములా ఈ-రేస్!

సోమవారం తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసిన తరువాత మంత్రి పొంగులేటి మీడియా చిట్ చాట్ లో ఆసక్తికరమైన వ్యాఖ్య చేశారు. తెలంగాణలో ఏ బాంబు పేలుతుందో త్వరలో కేటీఆర్ కు తెలుస్తుందని అనటం. దీని ద్వారా కేటీఆర్ అరెస్టు తప్పదని చెప్పకనే చెప్పారాయన. మరోవైపు, తనను ఎప్పుడు అరెస్టు చేస్తారా అని ఎదురుచూస్తున్నట్టుగా ఉంది కేటీఆర్ స్పందన. అరెస్టు చేసుకుంటే చేసుకోండి.. జైల్లో యోగా చేసుకుంటా.. తర్వాత వచ్చి పాదయాత్ర చేసుకుంటా అని. ఈ మధ్య కాలంలో జైలుకు వెళ్లిన వారంతా సీఎంలు అవుతున్నారనే సెంటిమెంట్ తనకు కూడా పని చేస్తుందని కేటీఆర్ అనుకుంటున్నారేమో తెలియదు. కానీ, ఆయన అరెస్టుకు దారితీస్తున్న ఫార్ములా ఈ-రేస్ కు సంబంధించిన కేసుతో ఇప్పుడు తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్ గా సాగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పోరాడుతుండగా అదే స్థాయిలో అధికార పార్టీ వైపు నుంచి రీసౌండ్ వస్తోంది. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకున్న అక్రమాలపై విచారణ జరుపుతామని పదే పదే చెబుతున్న కాంగ్రెస్ సర్కార్.. ఆ దిశగానే అడుగులు వేస్తోంది.

ఇప్పటికే చాలా విషయాలపై ఏసీబీ విచారణ జరుగుతోంది. ఇందులో ఒకటిగా హైదరాబాద్ ఫార్ములా ఈరేసు కూడా ఒకటి. ఈ వ్యవహారం ఇప్పుడు కేటీఆర్ మెడకు చుట్టుకుంది.

ఫార్ములా ఈ కార్ల రేస్ కేసులో కేటీఆర్ ను విచారించేందుకు సర్వం సిద్ధమైంది. ఆయనను ప్రాసిక్యూషన్ చేసేందుకు ఏసీబీకి అనుమతిస్తూ గవర్నర్ ఇచ్చిన లేఖపై సోమవారం కేబినెట్ భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. సీఎం రేవంత్ ఈ సమావేశంలో ఎంక్వైరీపై నిర్ణయం తీసుకు న్నారు. ఆ వెంటనే సీఎస్ శాంతికుమారి.. గవర్నర్ నుంచి వచ్చిన పర్మిషన్ లెటర్ ను ఏసీబీకి అందజేశారు. దీంతో ఒకటి, రెండు రోజుల్లోనే కేటీఆర్?ను ఏసీబీ విచారణకు పిలిచే

అవకాశం కనిపిస్తోంది.

ఈ కేసులో కేటీఆర్ పాత్రపై పక్కా ఆధారాలను సేకరించిన ఏసీబీ.. ఆయనను ఎంక్వైరీకి పిలవా లని ఇప్పటికే భావించింది. కానీ, కేటీఆర్ ఎమ్మెల్యే కావడంతో విచారణకు అనుమతించాలని ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ అనుమతి కోరింది. న్యాయ సలహా తీసుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు ఇటీవలే అనుమతి ఇచ్చారు. తాజాగా అనుమతి లేఖ కూడా అందడంతో కేటీఆర్ ను ఎంక్వైరీకి పిలిచేందుకు ఏసీబీ ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇప్పటికే ఆయన పాత్రకు సంబంధించిన ఆధారాలను సేకరించిన ఏసీబీ అధికారులు.. విచారణ సందర్భంగానే అదుపులోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన సీజన్ 9 ఫార్ములా ఈ కార్ల రేస్తో పాటు నిర్వహించాలని భావించిన సీజన్ 10 ఫార్ములా ఈ-రేస్ కు నాటి రాష్ట్ర కేబినెట్ తో పాటు నాటి సీఎం ఆమోదం లేదు. సీజన్ 9 నిర్వహణకు రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కోసం హెచ్ఎండీఏ రూ.20 కోట్లు ఖర్చు చేసింది. స్టాల్స్, ప్రచారం, సీటింగ్, వీధిదీపాల లాంటి వాటికోసం 'నెక్ట్స్ జెన్ గ్రీన్ కో' అనే ప్రైవేటు సంస్థ రూ.150 కోట్లు ఖర్చు చేసింది. ఇంకో రూ.30 కోట్లను 'హైదరాబాద్ రేసింగ్ లిమిటెడ్' ఖర్చు పెట్టింది. సీజన్? 9లో నాటి రాష్ట్ర ప్రభుత్వం, గ్రీన్ కో (నెక్ట్స్ జెన్), ఫార్ములా ఈ (ఎఫ్ఈఓ) ఉన్నాయి. ఈ సీజన్ లో నాటి రాష్ట్ర ప్రభుత్వం/ హెచ్ఎండీఏ కేవలం ఫెసిలిటేటర్ గానే ఉంది. ఫెసిలిటేటర్ గా ఉన్న ప్రభుత్వ పాత్ర.. కేవలం ఏర్పాట్లకు సహకరించడం

మాత్రమే! లాభనష్టాలతో సర్కారుకు ఎలాంటి సంబంధం లేదు. ఫార్ములా ఈ-రేస్ ను ప్రమోట్ చేసిన గ్రీన్ కోకు సీజన్ 9లో చాలా నష్టం వచ్చింది. దీంతో ప్రైవేట్ ప్రమోటర్ గా ఉన్న గ్రీన్ కోను సీజన్ 10 నుంచి తప్పించి ఫార్ములా ఈ(ఎఫ్ఈఓ)తో ఒప్పందం చేసుకున్నారు. ఇక సీజన్ 10కు సంబంధించి ఫార్ములా -ఈ రేస్ అగ్రిమెంట్ కు ముందే అదీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న

సమయంలో అక్టోబర్ 2023న రూ.55 కోట్లు హెచ్ఎండీఏ చెల్లించింది. అది కూడా విదేశాల్లో ఉన్న కంపెనీకి ఆర్బీఐతో పాటు ఇతరత్రా ఎలాంటి పర్మిషన్లు లేకుండానే చెల్లింపులు చేశారు. ఏదైనా ప్రైవేట్ ఏజెన్సీ లేదా కంపెనీలతో ఇలాంటి ఈవెంట్లు నిర్వహించేముందు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవాలి. కానీ, సీజన్? 10 విషయంలో ఒప్పందం కంటే ముందే ఫండ్స్ చెల్లించే శారు. నిధులు పంపిన 18 రోజులకు అదీ ఎన్నికల కోడ్ సమయంలో ఒప్పందం చేసుకున్నారు. దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి పర్మిషన్లు తీసుకోలేదు. ఈ ఒప్పందం వల్ల హెచ్ఎండీఏ(రాష్ట్ర ప్రభుత్వం) పై రూ.200 కోట్ల భారం పడింది. న్యాయ వివాదాలు వస్తే లండన్ కోర్టులో తేల్చుకోవాలనే నిబంధన ఉంది. ఎఫ్ఈఓ (ఫార్ములా-ఈ) వ్యక్తులెవరూ సెక్రటేరియెట్ కు రాలేదు. ముఖాముఖి చర్చలు కూడా జరగలేదు. చర్చలన్నీ ఈ-మెయిల్ ద్వారానే జరిగాయి. దీంతో విదేశీ కంపెనీకి వెళ్లిన ప్రభుత్వ సొమ్ము రూ.55 కోట్లను అప్పటి స్పెషల్ సీఎస్ అర్విండ్ కుమార్ చెల్లించాలంటూ ప్రస్తుత ప్రభుత్వం ఆయనకు నోటీసులు పంపింది. కాగా, ఈ విషయంలో తన పాత్ర ఏమీ లేదని.. అప్పటి మంత్రి కేటీఆర్ చెప్తేనే చేశానని అర్విండ్ కుమార్ సమాధానం ఇచ్చారు. దీంతో ఈ వ్యవహారంలో అవినీతి, అక్రమాలు జరిగినట్లు గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ కోసం ఏసీబీకి ఆదేశించింది.

మరోవైపు, ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించిన విషయం తెలిసిందే. ఈ-రేస్‌కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని? కానీ హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఇదే విషయాన్ని నీల్సన్ అనే సంస్థ కూడా చెప్పిందని గుర్తు చేశారు. ఫార్ములా ఈ-రేస్, మొబిలిటీ వీక్ అనే కార్యక్రమం ద్వారా దాదాపు రూ. 2,500 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. ఈ-రేస్‌ను ప్రభుత్వం తరపున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు. పురపాలక శాఖలో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ,

పురపాలక శాఖలో ఇంటర్నల్‌గా డబ్బు అడ్జస్ట్‌మెంట్ చేసుకోవచ్చని దీనికి కేబినెట్ అప్రూవల్ అవసరం లేదన్నారకు. హెచ్ఎండీఏ స్వతంత్ర బోర్డు అన్న కేటీఆర్ ఈ-రేస్ కారణంగా 49 దేశాల్లో హైదరాబాద్ పేరు తెలిసేలా చేశామన్నారు. ఈ కేసులో ఎలాంటి విచారణకైనా సిద్ధమేనంటూ కామెంట్స్ కూడా చేశారు. ఏదేమైనా ఇవాలో రేపో ..ఎప్పుడైనా కానీ కేటీఆర్ అరెస్టు మాత్రం తప్పదని అర్థమవుతోంది.

# లగచర్ల రైతులపై జరుగుతున్న అన్యాలను అక్రమాలను ఎండగడుతూ నిరసన

**హత్నూర .డిసెంబర్ 17 (తెలంగాణ సమాజం)**

హత్నూర మండలం దౌల్తాబాద్ చౌరస్తాలులో. లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ,అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా...రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండల దౌలతాబాద్ కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈకార్యక్రమంలో బీ అర్ యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...

**కొల్చారం, డిసెంబర్ 17( తెలంగాణ సమాజం )**


మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పోతంశెట్టిపల్లి గ్రామాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు చేపడుతున్న సర్వే తీరును పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి ఇల్లు లేని వారి వివరాలను ఆరా తీశారు. అర్హులైన పేదలకు న్యాయం జరిగేలా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఎంపీడీవో కృష్ణవేణి, ఏపీవో మహిపాల్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ అరుంధతి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

## - అంబేద్కర్ ప్రజాస్వామ్యాన్ని కాపాడండి... అంబేద్కర్ విగ్రహానికి బి ఆర్ ఎస్ నాయకుల వినతి పత్రం...లగచర్ల రైతుల అరెస్టుకు వ్యతిరేకంగా సర్వత్ర నిరసనలు...

**కొల్చారం, డిసెంబర్ 17( తెలంగాణ సమాజం )**



వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు కోసం ప్రభుత్వం తల సేకరణ కార్యక్రమం చేపట్టగా రైతులు దీనిని వ్యతిరేకించి కలెక్టర్ను అడ్డుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు రైతులను దోషులను చేసి వారిపై లాటి చార్జీ, అక్రమ అరెస్టులు చేశారు. దీంతో సర్వత్ర ప్రభుత్వం పై విమర్శలు వెల్లువెత్తాయి. కాగా ఈ కేసులో పోలీసులు ప్రధాన నిందితుడిగా పేర్కొన్న ఈర్యా నాయక్ అనే రైతుకు ఇటీవల గుండెపోటు రావడంతో పోలీసులు ఆయనకు సంకెళ్లు వేసి ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనతో రాజకీయ పార్టీలు, రైతు సంఘాలలో తీవ్ర నిరసన కార్యక్రమాలు చోటు చేసుకున్నాయి. కొల్చారం మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో బి ఆర్ ఎస్ నాయకులు రైతులతో కలిసి మంగళవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రంగంపేట, మాందాపూర్, చిన్న ఘనపూర్, వరిగుంతం గ్రామాలలో బి ఆర్ ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ప్రజాస్వామ్య దేశంలో అంబేద్కర్ సాక్షిగా ప్రభుత్వం రైతులపై ధమనకాండ కొనసాగిస్తుందన్నారు. లగచర్ల ఘటనలో అరెస్టు చేసిన రైతులను నిర్దోషులుగా ప్రకటిస్తూ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ముత్యంగారి సంతోష్ కుమార్, నరేందర్ రెడ్డి, బాగా రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, దొడ్ల ఆంజనేయులు, ఆరే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఆవుల రాజిరెడ్డి గారు

**నర్సాపూర్ డిసెంబర్ 17 ( తెలంగాణ సమాజం)**

నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఆవుల రాజిరెడ్డి. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నాగుల పల్లి గ్రామానికి చెందిన మీనా గారికి 25,000, కాగాజ్ మద్దూరు గ్రామానికి చెందిన రేఖ గారికి 19,000 వేల రూపాయల చెక్కులు మంజూరు కాగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేసిన పిసిసి ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నార



# కెసిఆర్ హయాంలో "నగదు" రేవంత్ పాలన లో "బేడీలు"

**దోమ డిసెంబర్ 18 తెలంగాణ సమాజం రిపోర్ట్**



దోమ అన్నం పెట్టె రైతులు కెసిఆర్ హయాంలో నగదుచూస్తేరేవంత్ రెడ్డి పాలనలో బేడీలు చూడాల్సి వస్తుంది అని దోమ మండల బీఆరెస్ నాయకులుపార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ మల్లేశం సొసైటీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాషా లు ఆవేదన వ్యక్త పరిచారు రైతుల పక్షాన అసెంబ్లీ లో మాట్లాడుతున్న బీ ఆరెస్ ఎమ్మెల్యే ల గొంతు నొక్కుతూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న పాలక పక్ష తీరుకు నిరసనగా వర్కింగ్ ప్రసిడెంట్ కేటీర్ పిలుపు మేరకు దోమ మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ప్రభుత్వనేతలకు కను విప్పు కలగాలని కర్షక కార్మికుల పేరిట అబధ్ధపుహామీలతో అధికారం లోకి వచ్చి హామీలను నెరవేర్చాలని అసెంబ్లీ లో ప్రతి పక్షం అడిగితె మైకులు కట్ చేస్తూ గౌరవప్రతిపక్ష సభ్యులను అవమాన పరచడం సీఎం సొంత నియోజకవర్గం రైతులకు బేడీలు వేయడం ఏంటని ప్రశ్నిస్తే కేసుల పేరిట భయభ్రాంతులకు గురి చేయడం మానుకొని రాష్ట్ర ప్రజలకు రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరిచే విదంగా జ్ఞానం ప్రసాదించాలని బీ ఆరెస్ నాయకులు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ను విన్నవించారు రైతులను విశ్వసించని ప్రభుత్వాలు మనుగడ సాధించడం కష్టం అన్నారు రైతులకు పెంచిన రైతు భరోసా ఎలాంటి ఆంక్షలు లేకుండా అమలు చేయాలనీ రెండు లక్షల రుణ మాఫీ యాభై శాతం కూడా అమలు కాలేదనీ రైతులు ఇంత దుర్భర పరిస్థితినీ పదేళ్ళలో ఎప్పుడు ఎదుర్కొలేదు అని ఏడాదిలో ఏం సాధించింది లేదని కేవలం మహిళలు ఉచిత ప్రయాణం తో ఇబ్బందుల ప్రయాణాలు మాత్రమే చేస్తున్నారని బస్సుల సంఖ్య తగ్గించడం తో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు వికారాబాద్ జిల్లాకు నిధులతో పాటు బస్సులను కూడా తగ్గించారాని కొడంగల్ ప్రాంతానికి నిధులు బస్సులను పెంచుకున్నారు జిల్లా ఎమ్మెల్యే లు నోరు మెదపడం లేదన్నారు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రేవంత్ రెడ్డి కక్ష సాధింపులకు మలుచు కోరాదు పని చేసి చూపించాలి అన్నారు కేసులు పెట్టి జైళ్లకు తోలితే నీవు సీఎం కాలేదా ఇప్పుడు కేటీర్ అలాగె అవుతారు అని పేర్కొన్నారు లగ చెర్ల రైతులను విడుదల చేయాలి పెంచిన రైతు భరోసా అమలు చేయాలి అని నినాదాలు చేసారు ఈ కార్యక్రమం లో పార్టీ యువ నాయకులు శశి దర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఫకీర్ మైనొద్దీన్ గోపాల్ గౌడ్ టీ రాములు అనంతయ్య గోపాల్ రెడ్డి అనేక మంది రైతులు పాల్గొన్నారు

# ఇందిరామహిళాశక్తి యూనిట్లను క్షేత్రస్థాయి లో సందర్శించిన జిల్లా కలెక్టర్

## నమ్మకం పెంచుతూ వ్యాపారం విస్తరించాల జిల్లా కలెక్టర్

## ముజమ్మిల్ ఖాన్ ప్లాస్టిక్ ప్లేట్లు,కవర్ల వాడకం నివారించాలి






**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 17**

ఖమ్మంఇందిరామహిళాశక్తి యూనిట్ లను క్షేత్ర స్థాయిలోసందర్శించిన జిల్లా కలెక్టరప్రజలలో నమ్మకం కలిగిస్తూ వ్యాపారాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్ లబ్దిదారులకు సూచించారు. మంగళవారం సింగరేణి మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వశక్తి మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ యూనిట్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.కారేపల్లిలో ఇందిర మహిళా శక్తి పథకంలో విజేత ఎస్.హెచ్.జి మహిళ సమైక్య సభ్యురాలు కె. కళమ్మకు మంజురైన యూనిట్ మణి హోమ్ ఫుడ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.వెన్నెల గ్రామ గ్రూప్ సంఘం సభ్యురాలు కళావతి ఉపేందర్ కు మంజూరై నడుపుతున్న యూనిట్ వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ను, సాయిరాం ఎస్.హెచ్.జి సమైక్య సభ్యురాలు టి.
రూపకు మంజురై నడుపుతున్న వర్ష బ్యూటి పార్లర్ సెంటర్ ను, ఇందిర ప్రియదర్శిని గ్రూప్ సభ్యురాలు గంగరబోయిన లక్ష్మీ కాంతమ్మ సత్యంకు మంజూరైన యూనిట్ మురళీ మెస్,వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీ పాయింట్ ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మణి హెూం ఫుడ్ దగ్గర ఏ పదార్దాలు అమ్ముతున్నారు,యూనిట్ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది,పిల్లలు ఏం చదువుకున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్ష బ్యూటీ పార్లర్ వ్యాపారం ఎలా నడుస్తుంది, పెళ్ళి సమయంలో మేకప్ పనులు ఎలా ఉంటాయి, మేనిక్యూర్ పెడిక్యూర్ వంటి కొత్త సేవలు అందించాలని, పార్లర్ కు వచ్చే కస్టమర్లతో మంచి పేరు డెవలప్ చేసుకోవాలని అన్నారు. మెస్ నిర్వాహకురాలి కోరిక మెరకు మెస్ లో భోజనం చేశారు. కూరలు రుచిగా ఉన్నాయని, భోజనం చాలా బాగుందని కలెక్టర్ కితాబిచ్చారు. వండే పదార్థాలలో శుచి, శుభ్రతను పాటిస్తూ నాణ్యతలో లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ ప్లేట్స్, కవర్స్ వాడకుండా నిషేదించాలని వాటికి ప్రత్యామ్నాయంగా అరటి అకులు ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు.వంట అద్భుతంగా ఉందని ఇదే పద్ధతి కొనసాగిస్తూ నమ్మకం పెంచుకుంటూ వ్యాపారం సాగించాలని ఆకాంక్షించారు.వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ఏర్పాటు కోసం రుణం ఎంత తీసుకున్నారు, వ్యాపారం ఎలా జరుగుతుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పరికరాలు మాత్రమే కొనుగోలు చేసి వ్యాపారం చేయాలని, పరికరాలు కొనుగోలు చేసే టైంలో నలుగురు దగ్గర ధరలను చెక్ చేసుకోవాలని అన్నారు. మన ఆదాయం ఎలా పెంచుకోవాలో ఆలోచిస్తూ వ్యాపారం చేయాలని, న్యాయబద్దంగా ఉండాలని, మన పెట్టుబడి త్వరగా సంపాదించాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపిడివో సురేందర్, ఎంఐవో జయరాజ్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు....

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 17 తెలంగాణ సమాజం ప్రతినిధి**

రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాలనుసారం.. లగచర్ల రైతులపై ప్రభుత్వ దమననితిని వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు....రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు... రైతులకు బేడీల.. సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు... మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ...లగచర్ల గిరిజన రైతులు రెక్కల కష్టం చేసుకొని బతికిన భూములను ఫార్మా సిటీ పేరుతో భూములను తీసుకోవాలని చూస్తే వద్దు అని అధికారులను అడ్డుకున్నందుకు రైతులను జైలు పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుంది ... రైతు వ్యతిరేకి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం...నెల రోజుల నుంచి లగచర్ల రైతులను విడుదల చేయాలని వివిధ రకాలుగా నిరసనలు తెలిపిన ప్రభుత్వం స్పందించకపోవడంతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కి వినతి పత్రం ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి అయినా వస్తుంది... కాంగ్రెస్ అగ్రనాయకులు రాహుల్ గాంధీ రాజ్యాంగం సంకల పెట్టుకొని పార్లమెంట్ లో దేశం అంత తిరుగుతున్నారు... ఇక్కడ ఉన్న కాంగ్రెస్ నాయకులు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే విధంగా.. రైతుకు స్వేచ్ఛ లేనివిధంగా చేస్తున్నారు...రైతులను ఏడిపిస్తున్నా ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదు... రైతులు ఆగ్రహంతో ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడం లేదు... డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం..రైతుల ఉసురు పోసుకుంటూ రైతులను నెల రోజుల పాటు జైల్లో వేసి రైతులకు బేడీలు వేసిన ఘనత ఈ ప్రభుత్వానిది...ప్రజా పాలన పేరుతో 6 గ్యారంటీ పేరుతో ప్రజలను మోసం చేసి... హామీలు అమలు చేయకుండా పూట గడుపుతుంది...స్థానిక సంస్థల ఎన్నికలు ఇప్పటికే జరిగి ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలిసి ఉండేది... అదే భయంతో ఇంకా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టడం లేదు...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించక తప్పదు... రైతుల యొక్క ఆగ్రహానికి కాంగ్రెస్ పార్టీ మాడి మసైపోతుంది...లగచల్ల బాధితులను బేశరథుగా విడుదల చేయాలి... వారిపై కేసులు ఎత్తివేయాలి...ఈ కార్యక్రమంలో మాజీ సీడిసి చైర్మన్ విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, సదాశివపేట మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, కార్యదర్శి నర్సింలు,మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఆంజనేయులు ,చక్రపాణి, విఠల్ ,%్రాూజూ% చైర్మన్ రత్నాకర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి ,కౌన్సిలర్లు విష్ణు అశ్విన్, మాజీ సర్పంచులు లక్ష్మారెడ్డి, రుక్కోమ్దీన్, మోహన్ సింగ్ నాయక్ ,ప్రకాష్, నాయక్ ,నాయకులు కృష్ణ, జీవి శ్రీనివాస్ ,ప్రవీణ్ కుమార్ ,సుధాకర్ ,మసూద్ ,శ్రీకాంత్ , ఎర్రోళ్ల చిన్న, నవీన్, మసూద్,

## బిఎస్పీ భద్రాచలం సోషల్ మీడియా ఇన్చార్జిగా జనగం కేశవరావు.

## అధికారికంగా ప్రకటించిన నియోజకవర్గ అధ్యక్షుడు కొండా చరణ్.

**తెలంగాణ సమాజం వాజేడు ప్రతినిధి.17**

వాజేడు:భద్రాచలం పట్టణ కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈయొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా భద్రాచల నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండ చరణ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జిగా వాజేడు మండలం గణపురం గ్రామానికి చెందిన జనగం కేశవరావును అధికారికంగా పార్టీ నియమించిందని తెలియజేశారు. బహుజన జాతి అభివృద్ధి కోసం అణగారిన వర్గాల ప్రజలకు రాజకీయ అధికార సాధన కోసం జరిగే ఉద్యమానికి సోషల్ మీడియా చాలా ప్రాముఖ్యమని ఈ పదవిని అలంకరించిన జనగం కేశవరావు సోషల్ మీడియా ద్వారా పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రజలకి మరింత చేరువ అయ్యేందుకు కృషి చేయాలని సూచించారు అనంతరం భద్రాచలం బహుజన సమాజ్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కేశవరావు మాట్లాడుతూ సమాజంలోని ప్రజలకు సమాచారం అందించడంలో సోషల్ మీడియా ప్రథమ స్థానంలో ఉంటుందని అన్నారు ప్రస్తుతం మంచి పని చేయడం ఎంత ముఖ్యమో చేసిన ఆ మంచి పనిని ప్రజలకు చేరువ చేయడం ప్రచారం చేయడం అంతే ముఖ్యమని తెలియజేశారు బహుజనుల ప్రయోజనం కోసం జరిగే ప్రతి పని ప్రజల వద్దకు చేరే విధంగా కృషి చేస్తానని అన్నారు అంతేకాకుండా సోషల్ మీడియా ద్వారా బహుజన వాదం భద్రాద్రి గడ్డ మొత్తం వ్యాప్తి చెందేలా బహుజన రాజ్యాధికారం దిశగా రాజకీయాలను అభివృద్ధి చేస్తామని తెలియజేశారు అంతేకాకుండా భద్రాద్రి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు సోషల్ మీడియా అధ్యక్షులను త్వరలో నియమిస్తానని తెలియజేశారు.




## ఎకరకు 5 ఎకరేలు ఋకబ్జా సంగతిమ్ అయినాహిందూ సంగహాలు !!

**మహబూబ్ నగర్ (తెలంగాణ సమాజం ప్రతినిధి )డిసెంబర్ 18**

బోయపల్లి శివార్ మహబూబ్నగర్ అర్బన్ సర్వేనెంబర్ 227 గత మూడు సంవత్సరాలుగా హిందూ స్మశాన వాటిక పైన లోకాయుక్తలో కోర్టుకు నడుస్తున్నది రేపు కూడా కోర్టుకు ప్రభుత్వం తరఫున హాజరైతున్నారు జిల్లా కలెక్టర్ కెళ్ళి దీనిపైన వార్డ్ నెంబర్ 35 ప్రజలు హిందూ సంఘాలు హిందూ స్మశాన వాటికనేలాగైనా కబ్జాదారుల నుంచి కాపాడాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు హిందూ సంఘాలు కూడా ఎలాగైనా హిందూ స్మశాన వాటికను కాపాడాలని మోతినారు సంజీవ్ నగర్ నూర్ నగర్ ప్రజలందరూ కోరుకుంటున్నారు కబ్జాదారుల నుంచి విడిపించాలని న్యాయపోరాటం చేస్తున్నాం

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇంట్లో అగ్ని ప్రమాదం.

## తృటిలో తప్పిన ప్రాణ ప్రమాదం.

## ఇంట్లో విలువైన సామాగ్రి దగ్ధం.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 17.**

ఇంటిపై విద్యుత్ వైర్లు మిళితమై విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లో నిప్పంటుకొని అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన తిమ్మాపురం గ్రామపంచాయతీలో చోటుచేసుకుంది. మంగళవారం బాధిత రాలు రూపవత్ సోనీ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీలో తమ ఇంటిపై ఉన్న కరెంటు కేబుల్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయని పై ఉన్న జమ్ము పాక కు నిప్పంటుకోవడంతో అకస్మాత్తుగా ఇంటి నుండి బయటికి వెళ్లినట్టు ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సమాచారం అందుకున్న స్థానికులు జూనియర్ రేవంత్ రెడ్డి స్థానిక వ్యక్తులతో కలిసి మంటలు చల్లారిచ్చే ప్రయత్నం చేశారు.ఈ సంఘటనతో ఇంటిలో ఉన్న విలువైన సామాగ్రి కాలిపోయాయని బాధితురాలు సోనీ వాపోయింది.వృద్ధాప్య దశలో ఉన్న సోనీ ఆవేదనకు ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది.





telanganasamajam.com
తెలంగాణ సమాజం
తెలుగు దినపత్రిక

# ముగిసిన బాస్కెట్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు

**(భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ సమాజం జిల్లా బ్యూరో).**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024 పోటీలలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడల అధికారి పరదామ రెడ్డి అధ్యక్షతన సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు జాన్సన్ డేవిడ్ (బాబు) మనీ నాయుడు ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో జిల్లా బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించి, సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొనే జిల్లా బాస్కెట్ బాల్ పురుషుల, స్త్రీల జట్లను ఎంపికలు చేసినట్లు తెలిపారు. ఈ జిల్లా పోటీలకు గాను జిల్లా నలుమూలల నుండి సుమారు 120 బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో నుండి అత్యద్భుతమైన ఆటను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 27 నుండి 30 వరకు హైదరాబాదులో నిర్వహించు రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 పోటీలకు పంపించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామ రెడ్డి తెలిపారు. ఈ పోటీలో భాగంగా డివైఎస్ఓ ఆఫీస్ స్టాఫ్ తిరుమల రావు, లక్ష్మణ్, సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.





# నేటి ఆర్టిజెన్ల టి విఎస్ జేఏసీ ఇందిరా పార్కు మహాధర్మా సభకు కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలి

## టీవీ జెఎసి స్టేట్ కో చైర్మన్ చింత ఎల్లయ్య.

## ధర్నాను విజయవంతం చేయాలని పిలుపు.

**దామరచర్ల తెలంగాణ సమాజం ప్రతినిధి డిసెంబర్ 16.**

విద్యుత్ వ్యవస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల కోసం తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని నేడు కచ్చితంగా హామీని అమలు చేయాలని టీవీఎస్ జెఎసి కో చైర్మన్ చింత ఎల్లయ్య వాపోయారు. టీవీ జెఎసి స్టేట్ పిలుపుమేరకు 18 న నేడు చలో హైదరాబాద్ ఇంద్ర పార్క్ మహాధర్నా కు ఆర్టిజన్లందరూ అధిక సంఖ్యలో పాల్గొనాలని టీవీ జేఏసీ స్టేట్ కో చైర్మన్ చింత ఎల్లయ్య పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో భాగంగా దామరచర్ల గణేష్ పాడు వీర్లపాలెం 132/33 కెవి ఎస్ఎస్లో కార్మికులను స్టేట్ కో చైర్మన్ చింత ఎల్లయ్య ధర్నాకు రావాలని మద్దతుగా నిలవాలని కార్మికులను ఆహ్వానించారు. టీవీ జేఏసీ తలపెట్టిన సభ తో ప్రభుత్వం కళ్లు తెరవాలని అందుకోసం రాష్ట్ర టిఎస్పిడీసీఎల్ ఎస్పిడీసీఎల్ కార్మికులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని ఈ కార్యక్రమా%శీ% విజయవంతం చేసేందుకు సంసిద్ధం కావాలని ఇది చివరి అవకాశం అన్నారు. గత ప్రభుత్వం రెగ్యులర్ చేశామని కాలయాపన చేయడం జరిగినదని మనం కోరి తెచ్చుకున్న మన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇంధన శాఖ మంత్రివర్యులు పై న్యాయం చేస్తారనే అపారవిశ్వాసం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దోనేటి నాగయ్య బొజ్జ శ్రీనివాసరావు అనుముల దశరథ కర్ణకోట సురేష్ కు%శీ%చెం చిరంజీవి, ఎండి రషీద్, రాంబాబు, రామకృష్ణ, నజీర్ బాబా, శ్రీనివాస్, శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, సతీష్, ఉపేందర్, కాసిం తదితరులు పాల్గొన్నారు.




# సమగ్ర ఇంటింటి సర్వే యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి

**దోమ డిసెంబర్ 18 తెలంగాణ సమాజం రిపోర్టర్**

వికారాబాద్ జిల్లా పరిగి కాంసెన్సీ దోమ మండల్ లో ఇంటింటి సర్వే కార్యక్రమం ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమం గురించి సర్వే చేయడం జరిగింది పరిగి ఎమ్మెల్యే డాక్టర్ తమన్నా రామ్మోహన్ రెడ్డి స్వగ్రామమైన శివారెడ్డి పల్లి ఊరిలో ఈరోజు ఈ కార్యక్రమం చేయడం జరిగింది ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణానికి అర్హులైన అందరికీ ఇల్లు ఇవ్వాలని ఉద్దేశంతో అందరికీ అందుబాటులో ఉండే కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని పథకాలు త్వరలో ఇవ్వబోతామని చెప్పుకుంటూ ఈ కార్యక్రమం చేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో శివారెడ్డి పల్లి సెక్రెటరీ సహారా బేగం మాజీ సర్పంచ్ టి నరేందర్ రెడ్డి దోమ మండల యువజన కాంగ్రెస్ నాయకులు జి శ్రీకాంత్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ కే చెన్నయ్య ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కే భీమయ్య మైనార్టీ సోదరుడు సాహెబ్ ఖాన్ కారోబార్ కిష్టయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఈ సత్యనారాయణ ఇక కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



# టిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టు

**పరిగి డిసెంబర్ 18 తెలంగాణ సమాజం రిపోర్టర్**

లగచర్ల పేద గిరిజన, దళిత రైతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేసి పరిగి పోలీస్ స్టేషన్కు తరలించడం జరిగింది ఈ సందర్భంగా అరెస్ట్ అయిన నాయకులు మాట్లాడుతూ బేడీలు వేసిన లగచర్ల రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని అరెస్టులతో మా పోరాటం ఆగదని ఈ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను ప్రజలకు తెలియజేస్తున్నందుకే బిఆర్ఎస్ నాయకుల అరెస్టులు జరుగుతున్నాయని తెలిపారు అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి గారు పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ గారు జాక్ రవికుమార్ రుక్కుంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాబాజిగూడ మాజీ సర్పంచ్ ప్రవీణ్ జాగృతి అధ్యక్షులు ఆసిఫ్ బలాల ఆనెం నరేష్ పాండు ఉన్నారు




# మృతురాల కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మార్కెట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి

**దోమ డిసెంబర్ 18 తెలంగాణ సమాజం రిపోర్టర్**

గుండాల గ్రామానికి చెందిన కామునిపల్లి పద్మమ్మ అకాల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న దోమ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పట్లోళ్ల ప్రభాకర్ రెడ్డి , కామునిపల్లి పద్మమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో గుండాల కాంగ్రెస్ నాయకులు జన్మండ్ల మల్లారెడ్డి , కురువ దాసగుంట శ్రీను, కురువ నక్క కిష్టప్ప, కురువ అంబయ్య, తలారి కృష్ణయ్య, దాసరిగుట్టు అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# రైతులకు సంకెళ్ళా...?

## -ప్రభుత్వం వెంటనే రైతులను విడుదల చేయాలి..-ప్రగతి నగర్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు %డ%నేతలు.

**బాచుపల్లి (తెలంగాణ సమాజం (ప్రతినిధి) డిసెంబర్ 17**



రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు గారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలలో భాగంగా ఈ రోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ,కార్పొరేటర్లు గాజుల సుజాత, బాలాజీ నాయక్, బొర్రా దేవి చందు ముదిరాజ్, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,లగచర్ల రైతుల గోసలు వినతిపత్రం రూపంలో సమర్పించి నిరసన తెలియచేసారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో వారిని ఇబ్బందులు పెట్టి సంకెళ్లు వేసి జైలుకు పంపడం అన్యాయం అన్నారు.ప్రభుత్వం రైతుల పట్ల ఒక నియంతలా వ్యవహరిస్తుంది. గిరిజన రైతులను అక్రమంగా అరెస్ట్ సంఘటనలు మళ్లీ భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రములో ఎక్కడ పునరావృతం కాకుండా చూసే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. తక్షణమే లగచర్ల రైతులను జైలు నుంచి విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.లేని పక్షంలో తెలంగాణ ఉద్యమం కంటే కూడా ఉద్యమాన్ని తీవ్రత చేస్తామని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా అధ్యక్షులు, యువజన విభాగ అధ్యక్షులు,డివిజన్ అధ్యక్షులు, సోషల్ మీడియా వారియర్స్, ఉద్యమకారులు,మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటి క్యాంప్.కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## ఖమ్మం రూరల్ మండలంలో54 మందిలబ్ధిదారులకురూ.15,89,500 విలువ చేసే చెక్కుల పంపిణీతిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కుల పంపిణీ

**ఖమ్మం తెలంగాణ సమాజంబ్యూరో డిసెంబర్ 17.**

చెక్కులను అందచేసిన క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారితెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ చెక్కులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణ కుమారి లబ్దిదారులకు అందించారు. ఖమ్మం రూరల్ మండలంలో 54 మంది లబ్ధిదారులకు రూ. 15,89,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 35మంది లబ్ధిదారులకు రూ. 13,43,000 చెక్కులను పంపిణీ చేశారు. మొత్తంగా 89మంది లబ్దిదారులకు రూ. 29,32,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ముదిరాజ్.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి, తిరుమలాయపాలెం మాజీ ఎంపీపీ మంగీలాల్ ,ఒకటవ డివిజన్ కార్పొరేటర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.






# అంతరాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టు రట్టు: భారీగా డ్రగ్స్ స్వాధీనం

**జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ సమాజం**

**దినపత్రిక ప్రతినిధి డిసెంబర్ 17**

డ్రగ్స్ సరఫరాను నిరోధించేందుకు పోలీసులు, ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, డ్రగ్స్ సరఫరా కొనసాగుతూనే ఉంది. పోలీసులు తీవ్ర చర్యలు తీసుకుంటున్నా, డ్రగ్ ముఠాలు ఈ చర్యలను పట్టించుకోకుండా సరఫరా చేస్తూనే ఉన్నారు. ఇంతలో, రాచకొండ పోలీసులు, ఎల్బీనగర్ జోన్ పోలీసులు కలిసి, మధ్యప్రదేశ్ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న భారీ డ్రగ్స్ ముఠాను పట్టుకున్నారు. 53.5 కిలోల గసగసాల మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు, వీటి విలువ కోటి 25 లక్షల రూపాయలు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, డ్రగ్స్ రవాణా చేస్తున్న ఈ అంతరాష్ట్ర ముఠాను ఛేదించారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు ఈ ఘటనపై మీడియాకు వివరాలు వెల్లడించారు.



# సంగారెడ్డి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన కనకదుర్గ ఫుడ్ కోర్ట్ ను సందర్శించి శుభాకాంక్షలు తెలియజేసిన పులిమామిడి రాజు.

**(సంగారెడ్డి జిల్లా తెలంగాణ సమాజం (ప్రతినిధి) సదాశివపేట డిసెంబర్ 17**

సంగారెడ్డి పట్టణంలో బైపాస్ రోడ్డు నందు నూతనంగా ప్రారంభించినటువంటి కనకదుర్గ ఫుడ్ కోర్ట్ వారి ఆహ్వాన మేరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు సందర్శించి మేనేజింగ్ డైరెక్టర్స్ అయిన పెరుమాళ్ళ పవన్, రాకేష్ ఠాగూర్లకు శుభాభివందనాలు తెలియ జేశారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ప్రజల ఆకలిని తీర్చే నిత్యవసరమైనటువంటి మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలని వారికి సూచించారు. ఇట్టి ఫుడ్ కోర్టులో చక్కటి టిఫిన్స్, గోలి సోడా, కాఫీ, చాయ్ వంటి పదార్థాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, ఇంత చక్కటి అవకాశాన్ని సంగారెడ్డి ప్రజలు ఉపయోగించుకోవాలని పులిమామిడి రాజు సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కోత్లాపూర్ శ్రీనివాస్, రమేష్ ఠాకూర్, ఆరూర్ అంజన్న, రాములు మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరామహిళాశక్తి యూనిట్లను క్షేత్రస్థాయిలోసందర్శించిన జిల్లా కలెక్టర్

## నమ్మకంపెంచుతూవ్యాపారం విస్తరించాలజిల్లా కలెక్టర్

## ముజమ్మిల్ ఖాన్ప్లాస్టిక్ ప్లేట్లు,కవర్ల వాడకం నివారించాలి





**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 17**

ఖమ్మంఇందిరామహిళాశక్తి యూనిట్ లను క్షేత్ర స్థాయిలోసందర్శించిన జిల్లా కలెక్టరప్రజలలో నమ్మకం కలిగిస్తూ వ్యాపారాలను విస్తరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఇందిరా మహిళా శక్తి పథకం యూనిట్ లబ్దిదారులకు సూచించారు. మంగళవారం సింగరేణి మండలంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వశక్తి మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన వివిధ యూనిట్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.కారేపల్లిలో ఇందిర మహిళా శక్తి పథకంలో విజేత ఎస్.హెచ్.జి మహిళ సమైక్య సభ్యురాలు కె. కళమ్మకు మంజురైన యూనిట్ మణి హోమ్ ఫుడ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు.వెన్నెల గ్రామ గ్రూప్ సంఘం సభ్యురాలు కళావతి ఉపేందర్ కు మంజూరై నడుపుతున్న యూనిట్ వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ను, సాయిరాం ఎస్.హెచ్.జి సమైక్య సభ్యురాలు టి. రూపకు మంజురై నడుపుతున్న వర్ష బ్యూటి పార్లర్ సెంటర్ ను,

ఇందిర ప్రియదర్శిని గ్రూప్ సభ్యురాలు గంగరబోయిన లక్ష్మీ కాంతమ్మ సత్యంకు మంజూరైన యూనిట్ మురళీ మెస్,వెజ్ అండ్ నాన్ వెజ్ కర్రీ పాయింట్ ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మణి హోం ఫుడ్ దగ్గర ఏ పదార్థాలు అమ్ముతున్నారు,యూనిట్ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది,పిల్లలు ఏం చదువుకున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్ష బ్యూటీ పార్లర్ వ్యాపారం ఎలా నడుస్తుంది, పెళ్ళి సమయంలో మేకప్ పనులు ఎలా ఉంటాయి, మేనిక్యూర్ పెడిక్యూర్ వంటి కొత్త సేవలు అందించాలని, పార్లర్ కు వచ్చే కస్టమర్లతో మంచి పేరు డెవలప్ చేసుకోవాలని అన్నారు. మెస్ నిర్వాహకురాలి కోరిక మెరకు మెస్ లో భోజనం చేశారు. కూరలు రుచిగా ఉన్నాయని, భోజనం చాలా బాగుదని కలెక్టర్ కితాబిచ్చారు. వండే పదార్థాలలో శుచి, శుభ్రతను పాటిస్తూ నాణ్యతలో లోపం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్లాస్టిక్ ప్లేట్స్, కవర్స్ వాడకుండా నిషేదించాలని వాటికి ప్రత్యామ్నాయంగా అరటి అకులు ఉపయోగించాలని కలెక్టర్ సూచించారు.వంట అద్భుతంగా ఉందని ఇదే పద్ధతి కొనసాగిస్తూ నమ్మకం పెంచుకుంటూ వ్యాపారం సాగించాలని ఆకాంక్షించారు.వెంకటేశ్వర ఆటోమొబైల్ షాపు ఏర్పాటు కోసం రుణం ఎంత తీసుకున్నారు, వ్యాపారం ఎలా జరుగుతుంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పరికరాలు మాత్రమే కొనుగోలు చేసి వ్యాపారం చేయాలని, పరికరాలు కొనుగోలు చేసే టైంలో నలుగురు దగ్గర ధరలను చెక్ చేసుకోవాలని అన్నారు. మన ఆదాయం ఎలా పెంచుకోవాలో ఆలోచిస్తూ వ్యాపారం చేయాలని, న్యాయబద్ధంగా ఉండాలని, మన పెట్టుబడి త్వరగా సంపాదించాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపిడివో సురేందర్, ఎంఐవో జయరాజ్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల బిల్లులపై దుమారంబి

పెండింగ్‌లో రూ.691 కోట్లు.. అవి బీఆర్ఎస్ ప్రభుత్వం హయాం నాటివే

అందుకే అది 'బకాయిల రాష్ట్ర సమితి'.. మంత్రిగా సంతకం చేయని హరీశ్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదు.

కానీ ఆ బిల్లులు చెల్లిస్తాం: మంత్రి సీతక్కబీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్.. కాంగ్రెస్ హస్తం భస్మాసుర హస్తమైంది: హరీశ్

అధికార, ప్రతిపక్షాల వాగ్వాదం.. 'లగచర్ల'పై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం

తోసిపుచ్చిన స్పీకర్ ప్రసాద్‌కుమార్.. అసెంబ్లీ సమావేశాల్లో గరంగరం

సభ అజెండాను ఇప్పుడే నిర్ణయించండి.. బీఏసీలో బీఆర్ఎస్ డిమాండ్

సభ్యులు సలహాలిస్తారు.. స్పీకర్ అజెండా నిర్ణయిస్తారు.. రేవంత్ స్పష్టీకరణ



**హైదరాబాద్, డిసెంబరు 17 తెలంగాణ సమాజం ప్రతినిధి**

శాసనసభ శీతాకాల సమావేశాలు గరంగరంగా జరుగుతున్నాయి. సోమవారం అసెంబ్లీలో తీవ్ర గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. వాయిదాలు, వాకౌట్ల పర్వం నడిచింది. శాసనసభలో 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. దొంగల రాజ్యం.. దోపిడి రాజ్యం' అని ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేయగా.. 'ఇది ప్రజాప్రభుత్వం' అని అధికారపక్ష సభ్యులు ప్రతి నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఉదయం సభ వాయిదా పడి తిరిగి మధ్యాహ్నం ప్రారంభం కాగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు కల్పించుకొని బీఆర్ఎస్ నేతలకు సభలో మాట్లాడే అవకాశం కల్పిస్తామన్నారు. అయినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తగ్గలేదు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఉద్దేశించి మాట్లాడారు. సభపైనా, స్పీకర్‌పైనా బీఆర్ఎస్ నేతలకు గౌరవం లేదా? అని ప్రశ్నించారు. సభా మర్యాదను మంటగలుపుతున్నారని మండిపడ్డారు. కాగా, లగచర్ల రైతుల అంశంపై చర్చ జరపాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ దాన్ని తోసిపుచ్చారు. రాష్ట్రంలో సర్పంచులకు బిల్లుల చెల్లింపుపై సభలో దుమారం రేగింది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం నాటి బిల్లులే పెండింగ్‌లో ఉన్నాయని, అది బీఆర్ఎస్ కాదని.. 'బకాయిల రాష్ట్ర సమితి' అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ధ్వజమెత్తారు. బిల్లులపై మంత్రి సరైన సమాధానం ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. బడా కాంట్రాక్టర్లకు ఒక్క నవంబరు నెలలోనే రూ.1,200 కోట్ల బిల్లులు చెల్లించిన ప్రభుత్వం.. రూ.లక్షల్లో ఉండే సర్పంచుల బిల్లులను చెల్లించడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. సర్పంచుల పాలిట కాంగ్రెస్ హస్తం భస్మాసుర హస్తమైందన్నారు. సభ ప్రారంభం కాగానే స్పీకర్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. పంచాయతీలు, మండల, జిల్లా పరిషత్తుల పెండింగ్ బిల్లులపై మంత్రి సీతక్క సమాధానమిస్తూ ఈ ఏడాది నవంబరు 1 నాటికి సర్పంచులకు చెల్లించాల్సిన బిల్లుల మొత్తం రూ.691.93 కోట్లుగా ఉన్నట్లు చెప్పారు. ఇవన్నీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి వచ్చిన వారసత్వ బిల్లులేనని, 2014 నుంచి కూడా పెండింగ్ బిల్లులు ఉన్నాయని తెలిపారు. అప్పటి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు ఒక్క సంతకం చేస్తే ఈ బిల్లుల చెల్లింపు జరిగిపోయేదని, అప్పుడు ఆ పని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.ఆ ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడం వల్ల సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు ఉన్నాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత పంచాయతీలకు రూ.740 కోట్లు, బీఆర్ఎస్ హయాంలో పెండింగ్ పెట్టిన ఉపాధి హామీ పథకం బిల్లుల నిధులు రూ.450 కోట్లు కూడా విడుదల చేశామని చెప్పారు. 'మన ఊరు-మన బడి' పథకం కింద గత ప్రభుత్వం రూ.1,100 కోట్ల విలువైన పనులు చేయించిందని, ఇందులో రూ.800 కోట్ల చెల్లింపులు పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేశారు. 15వ ఆర్థిక సంఘం కింద కేంద్రం నుంచి నిధులు రాలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పెండింగ్ బిల్లుల సొమ్మును చెల్లిస్తామని తెలిపారు. హరీశ్ మాట్లాడుతూ.. బిల్లుల గురించి గవర్నర్‌ను, మంత్రులను కలిసి మొర పెట్టుకుందామని వస్తే అరెస్టులు చేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుల బిల్లులు విడుదల చేయకుండా కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారని ఆరోపించారు. వీరికి 9 నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కాగా, రానున్న నాలుగేళ్లలో రాష్ట్రంలో 17 వేల కిలోమీటర్ల రోడ్లను నిర్మించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు.వెల్‌లోకి దూసుకెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుబిసభలో గందరగోళం కొనసాగుతుండగానే పర్యాటక విధానంపై మంత్రి జూపల్లి కృష్ణారావును మాట్లాడాలని స్పీకర్ కోరారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక స్థితిని దిగజార్చింది బీఆర్ఎస్సేనని మండిపడ్డారు. జూపల్లి మాట్లాడుతుండగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వెల్‌లోకి దూసుకెళ్లారు. వారి చేతుల్లో ఉన్న ప్లకార్డులను తీసుకోవాలని మార్షల్స్‌ను స్పీకర్ ఆదేశించారు. ప్లకార్డులను తీసుకునేందుకు యత్నించగా ఎమ్మెల్యేలు ప్రతిఘటించారు. ఆ గందరగోళం మధ్యనే సభను స్పీకర్ మంగళవారానికి వాయిదా వేశారు.పారిశ్రామిక పార్కులకు 13,741 ఎకరాల గుర్తింపు: శ్రీధర్‌బాబుబిరాష్ట్రంలోని 35 పారిశ్రామిక పార్కుల కోసం మొత్తం 13,741 ఎకరాలను గుర్తించామని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ఇందులో 2,338 ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా, 7,638 ఎకరాలు అసైన్డ్ భూమి అని, మరో 3,765 ఎకరాలు పట్టా భూమి అని వివరించారు. పారిశ్రామిక పార్కుల్లోకి అనుమతించిన సంస్థలు, ఉత్పత్తి ప్రారంభించని సంస్థల నుంచి భూమిని వెనక్కి తీసుకోవడం తదితర అంశాలను పరిశీలించడానికి కమిటీని వేశామని బీజేపీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

# తెలంగాణలో లాఠీరాజ్యం.. లూటీ రాజ్యం

**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రంను సమర్పించారు.అరాచక, దుర్మార్గ, నికృష్టమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ.చెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు..



# పోలీస్ స్టేషను సందర్శించిన డీఎస్పీ శ్రీనివాస్

**దోమ డిసెంబర్ 18తెలంగాణ సమాజం రిపోర్టర్**

పరిగి డి.ఎస్.పి. శ్రీనివాస్ దోమ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ నిర్వహించారు. సిబ్బంది పనితీరు అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు చేయడం జరిగింది. సైబర్ క్రైమ్ ప్రజల్లో అవగాహన కల్పించాలి అని పేర్కొన్నారు. ఇట్టి దీనిలో పరిగి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కూడా పాల్గొన్నారు.




# సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉద్యోగ భద్రత, సమ్మెకు పి ఆర్ టి యు టీఎస్ సంపూర్ణ మద్దతు


**తెలంగాణ సమాజం వరంగల్ జిల్లా బ్యూరో ప్రతినిధి**

సమగ్ర శిక్ష ఉద్యోగులు ఉద్యోగ భద్రత మరియు మినిమం టైం స్కేల్ సాధనకు హనుమకొండ ఏకశిలా పార్కు వద్ద చేస్తున్న న్యాయబద్ధమైన నిరవధిక సమ్మెకు పి ఆర్ టి యు టి ఎస్ చెన్నారావుపేట మండల శాఖ సంపూర్ణ మద్దతును తెలియజేస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సిఆర్పి లకు ఎం ఐ ఎస్ సిబ్బందికి, కంప్యూటర్ ఆపరేటర్లకు మినిమం టైం స్కేలు, ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేలు మరియు ఎస్ ఓ లకు మోడల్ స్కూల్ హాస్టల్ నిర్వహణ బాధ్యతల నుండి తప్పించాలని అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని మండల శాఖ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని విన్నవిస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పూజారి సురేందర్, ప్రధాన కార్యదర్శి బానోతు వెంకన్న, రాష్ట్ర బాధ్యులు పోలేపల్లి రవి, సుధాకర్ రెడ్డి, జమాండ్ల అశోక్, సురేష్ మరియు జిల్లా బాధ్యులు జగన్మోహన్, నరసింహారెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విజేందర్ మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రులను కలిసిన ఎమ్మెల్యే టి ఆర్ ఆర్

**పరిగి డిసెంబర్ 18తెలంగాణ సమాజం రిపోర్టర్**

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టు పనులను ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమారెడ్డిలకు షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో కలసి వినతిపత్రం అందజేశారు.ఉద్దండాపూర్ ప్రాజెక్ట్ వరకు నీటిని అందించేందుకు కాల్వల పనులు పూర్తయ్యాయన్నారు.పరిగి,షాద్ నగర్ ప్రాంతాల్లో దాదాపుగా 80వేల ఎకరాల సాగు నీటి కోసం ఏర్పాటు చేస్తున్న కేపీ లక్ష్మీ దేవిపల్లి ప్రాజెక్టు పనులను త్వరగా ప్రారంభించాలన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ను పూర్తి చేస్తామని హామీ ఇచ్చామని.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఆందోళనలు నిర్వహించామని గుర్తుచేశారు.లి



# దివ్యంగుల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు టీజీ ఐ ఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 17 తెలంగాణ సమాజం ప్రతినిధి**

అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న టీజీ ఐ ఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి దివ్యంగులు కు ఇందిరమ్మ ఇళ్ల ఇప్పించడానికి జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి ఇంచార్జి మినిస్టర్ కొండ సురేఖ దృష్టికి తీస్కుకువెళ్లి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యేలాగా చేస్తాం అన్నారు టి జి ఐ ఐ సి ద్వారా ఏర్పడే పరిశ్రమలలో దివ్యంగులకు ఉద్యోగుల ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడతానని తెలిపారు దివ్యంగులను చిన్నచూపు చూడోదని వారికి సరైన గౌరవం ఇవ్వాలని ప్రపంచంలో ఎంతోమంది దివ్యంగుల చాలా రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్నారని మీరుకుడా ఆత్మస్థైర్యం తో ముందుకు సాగాలని తెలిపారు ప్రభుత్వ పరంగా అన్ని విధాలా అండగా ఉంటామని అన్నారు మన జిల్లాలో జరిగిన దివ్యంగుల పోటీలలో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి లలిత జర్నలిస్ట్ షఫీ,జుబేదా తదితరులు పాల్గొన్నారు




# దత్తఆశ్రమంలో మృత్యుంజయ హెూమం

**జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ సమాజం**

**దినపత్రిక ప్రతినిధి డిసెంబర్ 17**

జిల్లాలోని ఆధ్యాత్మిక కేంద్రమైన బర్దిపూర్ ఆశ్రమంలో మంగళవారం విశ్వ మానవ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మృత్యుంజయ హెూమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీ 108 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, ఆశ్రమ ఉత్తరాధికారి మహంత్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్, మాతృశ్రీ అనసూయమాత, ఆనంద గిరి మాత, నందిని గిరి మాత, శివశక్తి నేతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలపై జరుగుతున్న అరాచకాలను అణిచివేసి లగచర్ల రైతన్నలను కాపాడాలని బిఆర్ఎస్ నాయకుల వినతి

**జహీరాబాద్ నియోజకవర్గం తెలంగాణ సమాజం**

**దినపత్రిక ప్రతినిధి డిసెంబర్ 17**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు, మాజి మంత్రివర్యులు, సిద్ధిపేట శాసన సభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు మరియు ఎమ్మెల్యే శ్రీ మాణిక్ రావు ఆదేశాల మేరకు, జహీరాబాద్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి దళిత, గిరిజన నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అణచివేతలను, ప్రత్యేకంగా లగచర్లలోని రైతుల భూములను బలవంతంగా లాక్కొనే ప్రభుత్వ చర్యలను ప్రస్తావించారు. వారు, కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తున్నట్లు ఆరోపిస్తూ, దళిత, గిరిజన రైతులకు ఎడారి చేసి వారి భూములను బలవంతంగా లాక్కొనే కుట్ర జరుగుతున్నదని చెప్పారు. న్యాల్కల్ మండలంలోని 2003 ఎకరాలలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో, ఆ గ్రామాల రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిపోతుందని వారు తెలిపారు. ఈ చర్య వల్ల భూగర్భ జలాలు కాలుష్యమై, సాగునీటికి, తాగునీటికి కష్టాలు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు తమ భూమిని వదలడం మాత్రం అనవసరం అని, ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిని జైలుకు పంపించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఈ వ్యవహారంపై భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దృష్టికి ఈ వినతి పత్రం అందజేయబడింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, జహీరాబాద్ మండల పార్టీ నాయకులు, దళిత, గిరిజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# పేద ప్రజలకు కమ్యూనిస్టుల సేవలు తప్పనిసరి అవసరం

## జమిలి వెనుక నియంత పాలన కుట్ర ఏడాది పొడవునా శత వసంతాల సంబురాలు సిపిఐ సమావేశంలో బాగం హేమంతరావు






**ఖమ్మం తెలంగాణ సమాజం**

**బ్యూరో డిసెంబర్ 17**

ఖమ్మంజమిలి ఎన్నికల వెనుక బిజెపి కుట్ర దాగి ఉందని నియంతృత్వం వైపు మోడీ ఆలోచనలు సాగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్లు జమిలి ఎన్నికలలో మతోన్మాదం ద్వారా లబ్ది పొందాలని చూస్తున్నాయని ఇది దేశ ఫెడరల్ స్ఫూర్తికి -విరుద్ధమన్నారు. చింతకాని, కొణిజర్ల మండలాలు, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల సిపిఐ సంయుక్త సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో మహ్మద్ సలాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గడిచిన 11 సంవత్సరాలుగా బిజెపి భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తూనే ఉందని తాము ఈ దేశాన్ని శాశ్వతంగా పాలించాలన్నదే బిజెపి, ఆర్ఎస్ఎస్ల లక్ష్యమని -ఆరోపించారు. భారతదేశం సువిశాల ప్రజాస్వామిక దేశమని విభిన్న మతాల, భాషల, సంస్కృతుల సమ్మేళనమని ప్రాంతానికో భావన ఉండే ఈ దేశంలో జమిలి ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని ప్రస్ఫూటింపచేయలేవన్నారు. ఇప్పటికే -మత చిచ్చుకు తెరలేపిన బిజెపికి దేశ రాజ్యాంగంపై నమ్మకం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారిన రాజకీయ, ఆర్థిక, సామాజిక పరిస్థితుల నేపథ్యంలో కమ్యూనిస్టుల అవసరం పెరుగుతుందని హేమంతరావు తెలిపారు. దేశంలో పాలన కార్పొరేట్లు, సంపన్న వర్గాల కోసమే సాగుతుందన్నారు. దేశంలో కమ్యూనిస్టులు బలంగా ఉన్నప్పుడు పేదలు,కార్మికులకు అనుకూలమైన చట్టాలు వచ్చాయని ప్రస్తుతం పేదల కోసం ఉన్న పథకాలు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వచ్చినవే అన్నారు. పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, నిర్బంధాలు, సంపన్న అనుకూల శాసనాలు,వ్యవసాయ రంగం సంక్షోభం కార్పొరేటీకరణ కారణంగా ప్రజలు కమ్యూనిస్టులు బలంగా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్న భావనలో ఉన్నారని హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టులు బలపడటం చారిత్రిక అవసరమన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భావించిన భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతంలోకిఅడుగుపెడుతుందని, శత సంవత్సర సంబురాలను ఏడాది పొడవునా నిర్వహించనున్నట్లు హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 26న ఖమ్మంలో రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు, వేలాది మందితో ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. -వంద సంవత్సరాల పోరాట చరిత్ర, సాధించిన విజయాలు, పోరాట ఘట్టాలను నేటి తరానికి తెలియజేసేందుకు సభలు, సమావేశాలు, సెమినార్లు నిర్వహించనున్నామన్నారు. నాటి పోరాట ఘట్టాలను తెలియజేసేందుకుసాహిత్య, సంస్కృతిక రంగాలను వినియోగించుకోనున్నామని హేమంతరావు తెలిపారు. డిసెంబర్ 30న -నల్లగొండలో శత సంవత్సర ప్రారంభ సభ జరుగుతుందన్నారు. ఈ సభకు ఖమ్మంజిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలను తరలించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్,-రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్ కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాటి -వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు లోక్‌సభలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు

**న్యూ ఢిల్లీ :డిసెంబర్ 17 తెలంగాణ సమాజం ప్రతినిధి**


లోక్ సభ తో పాటు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిపేందుకు వీలుగా కేంద్రం లోని మోడీ ప్రభుత్వం రాజ్యాంగ,(129) సవరణ బిల్లును ఈరోజు లోక్ సభ లో ప్రవేశపెట్టింది, సామర స్యంగా ఎన్నికలు జరిపేందు కు వివాదాస్పదమైన వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు నేడు (డిసెంబర్ 17) లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి సిద్ధంగా ఉంది, బిజెపి తన ఎంపి లకు సభలోనే ఉండాలని మూడు లైన్ల విప్ జారీ చేసింది. బిజెపి నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం వివాదాస్పద 'ఒక దేశం ఒకే ఎన్నికల' బిల్లును ఈరోజు డిసెంబర్ 17న లోక్‌సభలో ప్రవేశపెట్టనుందని ప్రభుత్వ ప్రకటన తెలిపింది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ మంగళవారం లోక్‌సభలో రెండు ముఖ్యమైన బిల్లు లను ప్రవేశపెట్ట నున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వీటిలో %రాజ్యాంగ% బిల్లు, అధికారికంగా రాజ్యాంగం నూట ఇరవై తొమ్మిదో సవరణ బిల్లు, 2024, మరియు కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు. బిల్లును ప్రవేశపెట్టిన నేపథ్యంలో లోక్‌సభలోని ఎంపీలందరికీ బీజేపీ మూడు లైన్ల విప్ జారీ చేసింది. బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత, పార్లమెంటులో %దీజీ% యొక్క దీర్ఘకాల ఎన్నికల వాగ్దానాలలో ఒకటైన మేఘ్వాల్, విస్తృత సంప్రదింపుల కోసం పార్ల మెంటు జాయింట్ కమిటీకి సిఫార్సు చేయవలసిందిగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను అభ్యర్థించవచ్చు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ఎంపీల దామాషా బలాన్ని ప్రతిబింబిస్తూ దామాషా ప్రాతిపదికన ఉమ్మడి ప్యానెల్‌ను ఏర్పాటు చేస్తారు. పార్టీ అధికారి ప్రకారం, బిజెపి, అతిపెద్ద పార్టీగా, కమిటీకి ఛైర్మన్‌గా ఉంటుం ది మరియు బహుళ సభ్య పదవులను పొందుతుంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మంగళవారం సాయంత్రం లోగా కమిటీ కూర్పును ప్రకటిస్తారు. రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ మరియు %వీఖ% స్టాలిన్‌తో సహా పలువురు ప్రతిపక్ష నాయకులు దేశంలో ఏకకాల ఎన్నికల ఆలోచనను వ్యతిరేకించా రు, బిల్లు ప్రజాస్వామ్య వ్యతిరేకం" మరియు భారత ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కడానికి రూపొందించబడిన నిరంకుశ చర్య అని పేర్కొన్నారు. రామ్ నాథ్ కోవింద్ కమిటీ నివేదికలోని సూచనలను ఆమోదించిన కేంద్రం.. 'ఒకే దేశం ఒకే ఎన్నిక' బిల్లును రెండు దశల్లో అమలు చేయాలని నిర్ణయించింది. మొదటి దశలో లోక్‌సభ మరియు అసెంబ్లీ ఎన్నికలు కలిసి జరుగుతాయి, రెండవ దశలో సాధారణ ఎన్నికలు జరిగిన 100 రోజులలోపు స్థానిక సంస్థల పంచాయతీ మరియు మునిసిపాలిటీలు ఎన్నికలు జరగనున్నాయి. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా 'వన్ నేషన్ వన్ ఎలక్షన్' కోసం పిచ్ చేశారు , బిల్లు ఫెడరలిజం సూత్రాలను దెబ్బతీస్తుం దనే ప్రతిపక్షాల వాదనలను తోసిపుచ్చారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది కొత్త విషయం కాదు.. ఈ దేశంలో మూడు ఎన్నికలు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పద్ధతిలో జరి గాయి.. 1952లో అన్ని ఎన్నికలు ఒకేసారి జరిగాయి.. 1957లో వేర్వేరు తేదీల్లో ఎన్నికలు జరిగినా ఎనిమిది అసెంబ్లీలకు రాష్ట్రాలు రద్దు చేయబ డ్డాయి, దీని తరువాత కూడా, మూడవ ఎన్నికలు ఎక్కువగా ఒకే దేశం, ఒకే ఎన్నికల విధానా న్ని అనుసరించాయి,అని అమిత్ షా అన్నారు



# మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు..!


**హైదరాబాద్,డిసెంబరు17 తెలంగాణ సమాజం ప్రతినిధి**

రాష్ట్రంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 3వ తేదీ నుంచి జరగనున్నాయి. ఈ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇంటర్ బోర్డు అధికారులు సోమవారం విడుదల చేశారు. మార్చి 5 నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్, మార్చి 6వ తేదీ నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ వార్షిక పరీక్షలు ప్రారంభం అవుతాయి. మార్చి 25వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఇంటర్ పరీక్షల్లో భాగంగా ఎథిక్స్, హ్యూమన్ వ్యాల్యూ పరీక్షలను జనవరి 29వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నారు. జనవరి 30వ తేదీన ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలను ఉదయం 10 నుంచి 1 గంట వరకు నిర్వహించాలని అధికారులు సూచించారు. జనవరి 31వ తేదీన ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీషు ప్రాక్టికల్ పరీక్షలను, ఫిబ్రవరి 1వ తేదీన ఇంటర్ సెకండ్ ఇయర్ ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్!ఫిబ్రవరి 3వ తేదీ నుంచి రాష్ట్రంలో ఇంటర్ ప్రాక్టికల్స్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 22వ తేదీ వరకు జరగనున్నాయి. ప్రతీ రోజు రెండు సెషన్స్‌లో ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, రెండవ సెషన్‌ను మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్ వివరాలు (మొదటి ఏడాది పరీక్షలు)తేదీ పరీక్ష పేరు05-03-2025 సెకెండ్ ల్యాంగ్వేజి పేపర్-107-03-2025 ఇంగ్లీషు పేపర్-111-03-2025 మ్యాథమేటిక్స్ పేపర్-1ఏ, బోటనీ పేపర్-1, పొలిటికల్ సైన్స్ పేపర్-113-03-2025 మ్యాథమేటిక్స్ పేపర్-1బి, జంతుశాస్త్రం పేపర్-1, చరిత్ర పేపర్-117-03-2025 ఫిజిక్స్ పేపర్-1,ఎకనామిక్స్ పేపర్-119-03-2025 కెమిస్ట్రీ పేపర్-1, కామర్స్ పేపర్-121-03-2025 పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-1, బ్రిడ్జికోర్సు మ్యాథ్స్ పేపర్-124-03-2025 మోడరన్ లాంగ్వేజి పేపర్-1, జాగ్రఫీ వార్షిక పరీక్షల షెడ్యూల్ వివరాలు (రెండవ ఏడాది పరీక్షలు)తేదీ పరీక్ష పేరు06-03-2025 సెకెండ్ ల్యాంగ్వేజి పేపర్-210-03-2025 ఇంగ్లీషు పేపర్-212-03-2025 మ్యాథమేటిక్స్ పేపర్-2ఏ, బోటని పేపర్-2, పొలికల్ సైన్స్ పేపర్-215-03-2025 మ్యాథమేటిక్స్ పేపర్-2బి,జంతుశాస్త్రం పేపర్-2, చరిత్ర పేపర్-218-03-2025 ఫిజిక్స్ పేపర్-2, ఎకనామిక్స్ పేపర్-220-03-2025 కెమిస్ట్రీ పేపర్-2, కామర్స్ పేపర్-222-03-2025 పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ పేపర్-2, బ్రిడ్జికోర్సు మ్యాథ్స్ పేపర్-225-03-2025 మోడరన్ లాంగ్వేజి పేపర్-2, జాగ్రఫీ పేపర్-2మార్చి నెలాఖరు నుంచి టెన్త్ పరీక్షలు!ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ ఒకటి రెండు రోజుల్లో విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులు కసరత్తును చేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి ఈ పరీక్షలు ప్రారంభం అయ్యే విధంగా షెడ్యూల్‌ను రూపొందిస్తున్నట్టు సమాచారం. ఏడు రోజుల పాటు ఈ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను త్వరలోనే విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు.



# ఏడాదికో సినిమా చేయాలనుకుంటున్నా... - అమీర్‌ఖాన్

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు అమీర్ ఖాన్. ఇండస్ట్రీకి ఎన్నో సూపర్ హిట్స్ అందించిన అమీర్ ఖాన్.. చాలా రోజులుగా మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నాడు. తాజాగా ఓ చిట్‌చాట్ సెషన్‌లో ఈ స్టార్ హీరో చేసిన కామెంట్స్ అభిమానులు, ఫాలోవర్లలో ఫుల్ జోష్ నింపుతున్నాయి. ఓ నటుడిగా ఏడాదికో సినిమా చేయాలని అనుకుంటున్నానన్నాడు అమీర్‌ఖాన్. అంతేకాదు వచ్చే పదేళ్లలో మరిన్ని సినిమాలను నిర్మించాలనుకుంటున్నానన్నాడు. అంతేకాదు తన డ్రీమ్ ప్రాజెక్ట్ మహాభారత్‌ను తెరకెక్కించాలనుకుంటున్నట్టు చెప్పాడు. ఒకవేళ నేను ఈ సినిమా చేయగలిగితే.. ఈ ప్రాజెక్టుతో ప్రతీ భారతీయుడు గర్వపడేలా చేయాలని, భారతదేశం గురించి ప్రపంచానికి చూపించాలనుకుంటున్నానన్నాడు. అవార్డ్స్ షోలకు నో చెప్పడం గురించి ప్రశ్నించగా.. సినిమా అనేది సబ్జెక్ట్ ఓరియెంటెడ్‌గా సాగుతుంది.. ప్రతీ సినిమా సొంత కథను కలిగి ఉంటుందని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం సితారే జమీన్ పర్, కూలీ, లాహోర్ 1947 సినిమాలు అమీర్ ఖాన్ ఖాతాలో ఉన్నాయి. తలైవా నటిస్తోన్న కూలీ చిత్రంలో కీలక పాత్రలో నటిస్తుండగా.. సతారే జమీన్ పర్, లాహోర్ 1947 చిత్రాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నాడు. 2022లో వచ్చిన లాల్ సింగ్ చద్దా సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. దీంతో హీరోగా కొత్త సినిమాలేమి ప్రకటించలేదు. మరి తాజా కామెంట్స్‌తో అమీర్‌ఖాన్ నుంచి ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలుండబోతున్నాయని అర్థం చేసుకోవచ్చు.



# అడివిశేష్‌తో మృనాల్ ఠాగూర్ సినిమా

## డెకాయిట్ మూవీ ఫస్ట్ లుక్ వైరల్



టాలీవుడ్ హీరో అడివిశేష్ కాంపౌండ్ నుంచి బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయని తెలిసిందే. వీటిలో ఒకటి డెకాయిట్ . షనీల్ డియో కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్నాడు. అంతా అనుకున్నట్టుగా ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్‌ను ఫీ మేల్ లీడ్ రోల్‌లో ఫైనల్ చేశారు. చాలా రోజుల తర్వాత సస్పెన్స్‌కు తెరదించుతూ కొత్త లుక్ విడుదల చేశారు. డెకాయిట్ టీం కొత్త పోస్టర్‌లో మృణాల్ ఠాకూర్ ఓ చేత్తో స్టీరింగ్ తిప్పుతూ.. మరోచేతిలో పిస్తోల్ పట్టుకొని కనిపిస్తుంది. పక్కనే అడివి శేష్ సిగరెట్ వెలిగిస్తున్నాడు. అవును వదిలేసాను.. కానీ మనస్ఫూర్తిగా ప్రేమించాను.. అడివిశేష్‌కు బర్త్ డే విషెస్ తెలియజేసింది మృణాల్ ఠాకూర్. డెకాయిట్‌లో హీరోహీరోయిన్లిద్దరూ ఏదో మిషన్‌లో పాల్గొంటున్నట్టుగా ఉన్న తాజా పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీతోపాటు అంచనాలు అమాంతం పెంచేస్తుంది. ఈ ఏడాది ఫ్యామిలీ స్టార్, కల్కి 2898 ఏడీ చిత్రాల్లో మెరిసిన మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం నాలుగు హిందీ సినిమాల్లో నటిస్తోంది. అడివి శేష్ మరోవైపు వినయ్ కుమార్ దర్శకత్వం 'గూఢచారి' సీక్వెల్ 'జీ2'లో కూడా నటిస్తున్నాడు. ఈ మూవీ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌లపై టీజీ విశ్వప్రసాద్, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

# మంచు మనోజ్ కంప్లయింట్‌లో ఎలాంటి నిజం లేదు

## - పోలీసులకు నిర్మలాదేవి లేఖ



మంచు మోహన్ బాబు ఫ్యామిలీ వార్ ఇటు సినీ, అటు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. తండ్రీ కొడుకులు (మంచు మనోజ్, మంచు మోహన్‌బాబు) ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు చేసుకుంటున్నారు. పోలీస్ కంప్లెయింట్లు ఇచ్చుకుంటున్నారు. తన తల్లి నిర్మలా దేవి బర్త్‌డే పార్టీ శనివారం రాత్రి జరుగుతుండగా.. మంచు విష్ణుకి చెందిన మనుషులు జనరేటర్‌లో పంచదార పోశారంటూ మంచు మనోజ్ ఆరోపించిన విషయం తెలిసిందే. దీనిపై నిర్మలా దేవి తాజాగా స్పందించారు. మంచు మనోజ్ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ మేరకు వివరణ ఇస్తూ పహాడి షరీఫ్ పోలీసులకు మంచు నిర్మలా దేవి లేఖ రాశారు. డిసెంబర్ 14వ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా విష్ణు జల్‌పల్లి నివాసానికి వచ్చాడని తెలిపారు. తనతో కేక్ కట్ చేయించి బర్త్‌డే సెలబ్రేట్ చేసినట్లు చెప్పారు. విష్ణు ఎలాంటి దౌర్జన్యానికీ పాల్పడలేదని స్పష్టం చేశారు. మనోజ్ ఇచ్చిన కంప్లెయింట్‌లో నిజం లేదన్నారు. విష్ణు తన పుట్టిన రోజును సెలబ్రేట్ చేసి.. తన గదిలోని సామాను తీసుకొని వెళ్లిపోయినట్లు వివరించారు. అంతకు మించి అక్కడ ఎలాంటి గొడవా జరగలేదని మంచు నిర్మలా దేవి లేఖలో స్పష్టం చేశారు. ప్రస్తుతం ఈ లేఖ చర్చనీయాంశంగా మారింది.

# తొలిసారి నాగచైతన్యను శోభిత అప్పుడే చూసిందంట..!



టాలీవుడ్ సెలబ్రిటీలు అక్కినేని నాగచైతన్య-శోభిత ధూళిపాళ్ల ఇటీవలే వైవాహిక బంధంలోకి అడుగుపెట్టారని తెలిసిందే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ ఇద్దరు తమ ప్రయాణానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను తాజాగా ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు. 2018లో నాగార్జున నివాసంలో నాగచైతన్య-శోభిత తొలిసారి కలిశారట. స్పై సినిమా గూఢచారిలో తన యాక్టింగ్‌కు ఇంప్రెస్ అయి చైతూ నాన్న నాగార్జున ఇంటికి ఆహ్వానించారని చెప్పింది శోభిత. ఇక సోషల్ మీడియాలో ఒకరినొకరు యాడ్ చేసుకున్న వీరిద్దరూ 2022లో మొదటి సారి చిట్ చాట్ చేశారు. ఆహారం పట్ల తమకున్న ఇష్టం, ప్రేమ గురించి నెట్టింట షేర్ చేసుకున్నారు. ఇద్దరూ ఎప్పుడు కలిసినా ఆహారం గురించి చర్చించుకునేవాళ్లమంది శోభిత. చైతూ తనను తెలుగులో మాట్లాడమని ఎప్పుడూ అడిగేవాడని.. తెలుగులో మాట్లాడటం వల్ల తమ రిలేషన్‌షిప్ మరింత బలపడిందని చెప్పింది. ఇక రెండు వారాల తర్వాత నాగ చైతన్య తనతో కలిసి లంచ్ చేయడానికి ఫ్లైట్‌లో ముంబైకి వచ్చాడని శోభిత పేర్కొంది. అది చాలా మనోహరమైన విషయం. నేను నెట్టింట టెక్స్టింగ్ చేసేందుకు.. సోషల్ మీడియాలో కమ్యూనికేట్ చేయడానికి అభిమానిని కాదని.. అమెజాన్ ప్రైమ్ వీడియో ఈవెంట్‌లో తాము మళ్లీ కలుసుకున్నామని.. తాను రెడ్ డ్రెస్‌లో ఉండగా.. చైతూ బ్లూ సూట్‌లో ఉన్నాడంటూ చెప్పుకొచ్చింది చెప్పింది. తాము తొలిసారి ముంబైలోని ఓ కేఫ్‌లో కలుసుకున్నామన్న శోభిత.. అప్పుడు తాను ముంబైలో..నాగచైతన్య హైదరాబాద్‌లో ఉండేవాళ్లమంది. తన కోసం చైతూ తరచూ హైదరాబాద్ నుంచి ముంబైకి వచ్చేవాడని తెలిపింది. ఇప్పుడీ కామెంట్స నెట్టింట వైరల్ అవుతున్నాయి. నాగచైతన్య ఫ్యామిలీ న్యూఇయర్ వేడుకలకు నన్ను ఆహ్వానించారు. ఆ తర్వాతి ఏడాదే చైతన్య తన కుటుంబాన్ని కలిశాడని చెప్పింది శోభిత. ఒకరినొకరు అర్థం చేసుకున్న తర్వాత ఈ ఏడాది గోవాలో పెళ్లి ప్రపోజల్ తీసుకొచ్చినట్టు చెప్పింది.

# టాలీవుడ్ మరింత దగ్గరగా విజయ్‌సేతుపతి

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని విజయ్ సేతుపతి. ఈ స్టార్ యాక్టర్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం విడుదల పార్ట్ 2. కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మక్కళ్ సెల్వన్ టీం ప్రమోషన్స్‌లో భాగంగా హైదరాబాద్‌లో సందడి చేసింది. కాగా సైరా నరసింహారెడ్డి సినిమాలో కీలక పాత్రలో నటించిన విజయ్ సేతుపతి.. లీడ్ రోల్‌లో డైరెక్ట్‌గా తెలుగు సినిమా మాత్రం చేయలేదు. ప్రమోషన్స్ సందర్భంగా విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చే విషయంపై క్లారిటీ ఇచ్చాడు. టాలీవుడ్ దర్శకులు సిద్దం చేసిన కథలను వింటున్నానని.. తెలుగు సినిమా డెబ్యూకు అవకాశముందని హింట్ ఇచ్చేశాడు. టాలీవుడ్ డెబ్యూపై స్పందిస్తూ.. నేను అదే పనిలో ఉన్నా. త్వరలోనే అది జరుగవచ్చన్నాడు విజయ్ సేతుపతి. ఇప్పుడీ కామెంట్స్‌తో అభిమానులు, మూవీ లవర్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇదే నిజమైతే మరి విజయ్ సేతుపతిని తెలుగులో ఎలివేట్ చేసే ఆ దర్శకుడెవరన్నది సర్వత్రా ఆసక్తి నెలకొంది. కాగా విడుదల పార్ట్ 2లో సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

